# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**పత్రికా ప్రకటన.** **తేదీ.<u>01.09.2025.</u>**

**<u>మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి 05 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు 10000 వేల రూపాయలు జరిమానా విధించిన పోక్సో కోర్ట్ జడ్జ్ శ్రీమతి వి.భవాని గారు.</u>**

ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్ పరిదిలో ఫిర్యాది తన కుటుంబంతో కలిసి జీవిస్తున్నట్లు, ఫిర్యాదికి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు, స్థానిక పాఠశాలలో చదువుతున్నట్లు, ఈ క్రమంలో అనాధపిల్లలకు ఫండ్ కలెక్ట్ చేయు నిమిత్తం స్కూల్ మాస్టర్ గారు పిల్లలకు మీ ఇంటి సమీపంలో ఇళ్ల వద్దకు వెళ్లి కలెక్ట్ చేయమని చెప్పగా చేయడానికి వెళ్లిన సమయంలో ఇంటి సమీపంలోని బడుగు పాపారావు అనె వ్యక్తి డబ్బులు ఇస్తాను అని చెప్పి లోనికి పిలిచి చెయ్యి పట్టుకుని మంచంపై వేసి అసభ్యంగా ప్రవర్తిస్తుంటే సదరు బాలిక గట్టిగా అరుస్తూ అతన్ని తోసేసి బయటకు వచ్చి ఫిర్యాదికి జరిగిన విషయం చెప్పగా సదరు సంఘటనపై తగిన చర్య తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదుపై ఇబ్రహీంపట్నం పోలీసు వారు క్రైమ్ నెంబర్ **<u>606/2019</u>** U/s 354 IPC & sec 8 of POCSO act గా కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించిన్నారు.

అప్పటి ఇబ్రహీంపట్నం ఎస్.ఐ.శ్రీను గారు ధర్యాప్తు చేసి ది **<u>18.12.2019</u>** తేదీన నిందితుడైన ఇబ్రహీంపట్నం, మూలపాడు గ్రామానికి చెందిన బడుగు పాపారావు (38 సం) ను అదుపులోనికి తీసుకుని అరెస్ట్ చేయడం జరిగింది. అనంతరం చార్జ్ షీట్ ఫైల్ చేయడం జరిగింది.

**విచారణ అనంతరం నిందితుడైన ఇబ్రహీంపట్నం, మూలపాడు గ్రామానికి చెందిన బడుగు పాపారావు (43 సం) పై నేరం ఋజువైనందున ది.<u>01.09.2025</u> వ తేదీన విజయవాడ POCSO Court, జడ్జి శ్రీమతి వి.భవానీ గారు నిందితుడుకి 05 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు 10000 వేల రూపాయలు జరిమాన విధించడం జరిగింది. బాధిత బాలికకు 50 వేల రూపాయల నష్టపరిహారం వచ్చేలా చూడాలని డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ ఆధారిటీ వారిని ఆదేశించడం జరిగింది.**

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ **శ్రీ గెడ్డం.రాజేశ్వర రావు గారు**, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ శ్రీ జగదీశ్వరరావు గారు ఇబ్రహీంపట్నం ఇన్స్పెక్టర్ శ్రీ ఎ.చంద్ర శేఖర్ గారు మరియు, సి.ఎమ్.యస్. సిబ్బంది పర్యవేక్షణలో 08 మంది సాక్షులను విచారించడం జరిగింది.

*** * ***